**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.21-06-2018.**

# <u>నిషేదిత సిగరెట్లు, గుట్కా మరియు ఖైనీ ప్యాకెట్లు</u>
# <u>విక్రయిస్తున్న నలుగురు నిందితుల అరెస్ట్</u>
## *రూ.13 లక్షల విలువైన నిషేదిత పొగాకు ఉత్పత్తులు స్వాధీనం*

విజయవాడ నగర పోలీస్ శాఖ గుట్కా తయారీ మరియు అమ్మక దార్లపై ఉక్కుపాదం మోపి గుట్కా అమ్మకాలను నియంత్రించారు. ఈ క్రమంలో భాగంగా గుట్కా తయారీ కేంద్రాలయిన గుంటూరు జిల్లాలోని వెంకటాయపాలెం మరియు పశ్చిమ గోదావరి జిల్లా ఉండిలో దాడులు జరిపి తయారీ దారులను మరియు తయారీ ముడి పదార్థాల యంత్ర సామాగ్రిని స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ నియంత్రణ చర్యలో భాగంగా పకడ్బందీ వ్యూహంతో వలపన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనుమతిలేని సిగరెట్లను విక్రయిస్తున్న ఒక వ్యక్తిని మరియు రాష్ట్రంలో నిషేధించిన గుట్కా మరియు ఖైనీ ప్యాకెట్లను సరఫరా మరియు విక్రయాలు చేస్తున్న ముగ్గురు నిందితులు మొత్తం నలుగురు వ్యక్తులను ది.21.06.2018న అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుండి సుమారు రూ.13 లక్షల విలువైన నిషేధిత సిగరెట్లు, గుట్కాలు మరియు ఖైనీ ప్యాకెట్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :</u>**

1) క్రొత్త రాజరాజేశ్వరిపేటకు చెందిన పైలా కోటేశ్వరరావు (29)
2) కృష్ణలంకకు చెందిన రాయ కోటిరెడ్డి (73)
3) కృష్ణలంకకు చెందిన రాయ రోసిరెడ్డి(39)
4) అజిత్‌సింగ్ నగర్‌కు చెందిన గొంట్ల బాలాజీ (54) **(నిషేదిత సిగరెట్‌ల విక్రయదారుడు)**

**<u>స్వాధీనం చేసుకున్న సరుకు :</u>**

రూ.5 లక్షల విలువైన గుట్కాలు, ఖైనీ, జర్దాలు
రూ.8 లక్షల విలువైన విదేశీ సెగరెట్లు
**మొత్తం-13 లక్షల రూపాయలు**

ఈ కేసుకు సంబంధించి ది.20.06.2018న అజిత్‌సింగ్ నగర్ పోలీసులకు గుట్కా విక్రయాలపై గురించి అందిన సమాచారంపై రాజరాజేశ్వరిపేట మసీదు రోడ్డులో ఒక కిరాణా దుఖాణంపై దాడులు నిర్వహించి పైలా కోటేశ్వరరావును మరియు సరఫరారులైన కోటిరెడ్డి మరియు శ్రీనివాసరెడ్డిలను అదుపులోకి తీసుకోవడం జరిగింది. అనంతరం వీరిచ్చిన సమాచారం మేరకు కోటిరెడ్డి మరియు శ్రీనివాసరెడ్డిలకు సంబంధించిన ఒన్‌టౌన్‌లోని సాయి జనరల్ మర్చంట్స్‌పై దాడులు నిర్వహించి సుమారు రూ.5 లక్షల విలువైన గుట్కా, ఖైనీ, పాన్‌మసాలా మరియు జర్దాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

*(మిగతా 2వ పేజీలో ...)*

శ్రీనివాసరెడ్డి మరియు తన కుమారుడు కోటిరెడ్డి ఇద్దరు కలసి ఒన్‌టౌన్‌లో సాయి జనరల్ మర్చంట్స్ పేరుతో దుకాణం నిర్వహిస్తూ గుట్కా, ఖైనీ, పాన్‌మసాలా మరియు జర్ధాలను సరఫరా చేస్తుండగా, వీరి వద్ద నుండి సంబంధిత పొగాకు ఉత్పత్తులను కోటేశ్వరరావు కొనుగోలు చేసి విక్రయిస్తుంటాడు. ఇతను గుట్కాలతో పాటు పాన్‌మసాలా మరియు పొగాకు రెండు కలిపి విక్రయిస్తుంటాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గుట్కాలు మరియు ఖైనీలను నిషేదించడంతో ప్రజల అలవాట్లను ఆసరాగా చేసుకున్న కొంతమంది వ్యక్తులు పాన్‌మసాలాలో జర్ధాను కలిపి ప్రజల ఆరోగ్యంతో చెలగటమాడుతున్నారు.

అలాగే అజిత్‌సింగ్ నగర్ కృష్ణాహోటల్ సెంటర్ వద్ద గొంట్ల బాలాజీ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతనిచ్చిన సమాచారం మేరకు ఒన్‌టౌన్‌లో అతని షాపు అయిన సాయి ట్రేడర్స్ గోడౌన్‌లో దాడులు నిర్వహించి విదేశాలకు చెందిన సుమారు రూ. 8 లక్షల విలువైన వివిధ రకాలైన సిగరెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విధి నిర్వహణలో సమర్ధవంతంగా వ్యవహరించి నిషేదిత సిటరెట్లు మరియు గుట్కా విక్రయాలు మరియు సరఫరా చేస్తున్న నిందితులను పట్టుకున్న అజిత్ సింగ్‌నగర్ పోలీసు వారిని విజయవాడ నగర పోలీసు కమీషనర్ గారు అభినందించడం జరిగింది.

--xx--